RNI No: 2011 / 39606

# పబ్లిక్ టుడే

దిన పత్రిక

కడప / అన్నమయ్య

సంపుటి: 2 సంచిక: 359 మంగళవారం 3 మార్చి 2026

పబ్లిషర్: రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా

## యుద్ధ ప్రాంతాల్లోని కడప వాసులకు హెల్ప్‌లైన్

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వెల్లడి



వల్లూరు ( కడప),మార్చి 02, పబ్లిక్ టుడే: ఇజ్రాయిల్ మరియు ఇరాన్ దేశాల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో విదేశాల్లో నివసిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భద్రత మరియు (మిగతా 2వ పేజీలో)

# పెన్నా నదిలో పెద్ద దందా



### బ్రిడ్జీల కిందే ఇసుక దోపిడీ

### కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులకు ముప్పు

### తాగునీటిపై సంక్షోభ మేఘాలు

### అధికారుల మౌనం.. ప్రజల్లో ఆగ్రహం



చెన్నూరు, మార్చి 2 (పబ్లిక్ టుడే): ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ, ఎటువంటి అనుమతులు లేకుండానే పెన్నా నదిలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. కడప--కర్నూల్ జాతీయ రహదారిపై ఉన్న హైవే బ్రిడ్జి కింద, చెన్నూరు కొండపేట బ్రిడ్జికి అతి సమీపంలో రోజూ భారీగా ఇసుక తరలింపు జరుగుతుండటంతో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ బ్రిడ్జిల భద్రతపై తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వేసవికాలం ముంచుకొస్తున్న వేళ, నదిలో ఇసుకను పూర్తిగా తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చే అవకాశముందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికే పెన్నా నదిలో ఇసుక తగ్గిపోవడంతో రాళ్లు బయటపడుతూ నది ఎడారిలా మారిందని చెబుతున్నారు.

**బ్రిడ్జిల పునాదులకు ముప్పు**

నదిలో బ్రిడ్జిలకు అతి సమీపంలో ఇసుక ఎత్తడం వల్ల పునాదులు బలహీనపడే ప్రమాదం ఉందని ఇంజినీరింగ్ నిపుణులు చెబుతున్నారు. చిన్నపాటి వరదలే పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరికలు ఉన్నప్పటికీ, అక్రమ రవాణా ఆగే సూచనలు కనిపించడం లేదు.

**అధికారులకు ఫిర్యాదులు - చర్యలు శూన్యం**

స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని ప్రజలు (మిగతా 2వ పేజీలో)

# మహిళలు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

### జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

వల్లూరు (కడప), మార్చి 2, పబ్లిక్ టుడే: వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ శాఖ మహిళలు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో వారోత్సవాలలో భాగంగా కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుండి సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకూ సోమవారం సాయంత్రం భారీ రాలి నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సెవెన్ రోడ్స్ సర్కిల్ వద్ద మానవ హారం



నిర్మించి మహిళా భద్రతపై ప్లకార్డ్స్ చేతబట్టి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు, బాలికల భద్రతపై గత కొన్ని నెలలుగా కాలేజీలు, పాఠశాలలు, పల్లె నిద్ర కార్యక్రమాల్లో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 112 నెంబర్ కు ఫోన్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. క్రిమినల్ (నేర పూరిత చర్య) కోణం ఉంటే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ (మిగతా 2వ పేజీలో)

## శేష వాహనంపై విహరించిన శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి

రామసముద్రం,ఫిబ్రవరి 02 పబ్లిక్ టుడే. మండలంలోని చెంబకూర్ లో వెలసి ఉన్న శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శేష వాహనంపై శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి విహరించారు.ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి ఉంజల సేవ,తోమాల సేవ,భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి హనుమంత వాహనంపై విహరించారు. స్వామి వారి వాహన సేవ ముందు భక్తులు కర్పూర హారతులతో స్వామివారికి హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

**(1వ పేజీ తరువాయి)**మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి 8 న జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలలో విజేతలకు బహుమతులను అందచేయనున్నట్లు ఎస్.పీ తెలిపారు. ర్యాలీకి విచ్చేసిన కళాశాల విద్యార్థినులందరూ మహిళా దినోత్సవ వేడుకలకు రావాలని జిల్లా ఎస్.పీ ఈ సందర్భంగా ఆహ్వానించారు. ర్యాలీలో అడిషనల్ ఎస్.పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అడిషనల్ ఎస్.పీ (ఏ.ఆర్ ) బి.రమణయ్య, కడప డి.ఎస్.పీ ఏ.వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్టేషన్ డీ.ఎస్.పీ ఈ. బాలస్వామి రెడ్డి, ఎ. ఆర్ డి ఎస్పీ పి. నాగేశ్వర రావు, మహిళా పీ.ఎస్ సి.ఐ ఎల్లమరాజు, నగరంలోని వివిధ కాలేజీల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థినులు, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీలేరులో ఆకతాయిల ఆగడాలు

పీలేరు, మార్చి 2, పబ్లిక్ టుడే: పీలేరు పట్టణంలో విద్యార్థినులపై ఆకతాయిల వేధింపులు పెరుగుతున్నాయని ఆరోపిస్తూ దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ (డీబీఎస్ఎఫ్) ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్ పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలకు ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. ఈ సమయంలో కొందరు యువకులు మద్యం సేవించి మోటార్ సైకిళ్లపై తిరుగుతూ కాలేజీల నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు అమ్మాయిలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో పీలేరు ఆర్టీసీ బస్టాండ్ మరియు విద్యాసంస్థల పరిసరాల్లో పోలీస్ గస్తీ ఏర్పాటు చేయాలని, మహిళా పోలీసులను విధుల్లో ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల్లో ధైర్యం నింపే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెల వినోద్ కుమార్, గోవర్ధన్, కే.కుమార్, వెంకట్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాంతాల్లోని కడప వాసులకు హెల్ప్‌లైన్

**(1వ పేజీ తరువాయి)**శ్రేయస్సు పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన పౌరులు లేదా వారి బంధువులు యుద్ధం జరుగుతున్న దేశాల్లో ఎటువంటి సమస్యలు లేదా ఇబ్బందులుఎదుర్కొంటున్నట్లయితే, వారికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైతే టోల్‌ఫ్రీ నంబర్: 08562- 246344 కు సంప్రదించి సంబంధిత వివరాలు తెలియజేయవలసిందిగా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# పెన్నా నదిలో పెద్ద దందా

**(1వ పేజీ తరువాయి)**ఆరోపిస్తున్నారు. ఎవరు ప్రశ్నించినా “కలెక్టర్‌కి చెబుతాం” అన్న హెచ్చరికలతో కొద్దిసేపు వాహనాలు ఆపి, చిన్న గోతులు తవ్వి, పోలీసులు వెనుదిరిగిన వెంటనే మళ్లీ పూడ్చి ఇసుక తరలింపు కొనసాగించడం పరిపాటిగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### జీవనోపాధిపై దెబ్బ

వాహనాల ద్వారా అక్రమంగా ఇసుక తరలించడంతో, ఎడ్లబండ్లతో జీవనోపాధి సాగించే కార్మికులు పనిలేక ఇబ్బందులు పడుతున్నారు. కనుపర్తి ప్రాంతంలో ఇసుక తరలింపుపై ఇటీవల వర్గాల మధ్య ఘర్షణలు జరిగిన సంఘటనలు కూడా ఉద్రిక్తతకు దారితీశాయి.

### నిద్రలో భూగర్భ జల, గనుల శాఖలు?

నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ దందాపై



భూగర్భ జల శాఖ, గనుల శాఖ అధికారులు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పత్రికల్లో వరుస కథనాలు వచ్చినా చర్యలు లేకపోవడం అధికారుల వైఖరిపై అనుమానాలకు తావిస్తోంది.

### ప్రజాగ్రహం తప్పదా?

ప్రజల తాగునీరు, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కంటే అక్రమ దందాలకు ప్రాధాన్యం ఇస్తే భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలు తప్పవని స్థానికులు హెచ్చరిస్తున్నారు. బ్రిడ్జిలకు సమీపంలో ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పెన్నా నదిని, బ్రిడ్జిలను కాపాడతారా? లేక అక్రమ ఇసుక మాఫియాకు మరింత వీలు కల్పిస్తారా?

ప్రజల ప్రాణాలు, ప్రభుత్వ ఆస్తుల రక్షణే ప్రధానమా… లేక అక్రమ దందాలే ప్రధానమా? అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది.

# శ్రీ ముక్కటేశ్వర స్వామి ఉత్సవాలకు ముస్తాబైన నరసాపురం

## నేటి నుంచి మూడు రోజులపాటు ఉత్సవాలు

రామసముద్రం.మార్చి 02 పబ్లిక్ టుడే . మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామం వెలసి ఉన్నటువంటి శ్రీ ముక్కంటేశ్వర స్వామి తిరునాళ్లకు ఆలయం నరసాపురం గ్రామం అతి భారీ విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబయింది. మండలంలోని కని విని ఎరగని రీతిలో నిర్వహించే ఈ ఉత్సవాలు గ్రామంలోని ప్రతి వీధి అందంగా సుందరంగా విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. గ్రామంలోని పెద్దలు మాట్లాడుతూ పూర్వం నుంచి మా గ్రామంలో ప్రతి సంవత్సరం కదిరి పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఉదయం స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. మూడవ తేదీ గురువారం నుండి గురువారం వరకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ ముక్కంటేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా నరసాపురం గ్రామస్తులచే రాత్రి 8 గంటలకు జానపద కోలాటం ఒంటిగంట వరకు బుధవారం వేకువజామున శ్రీ ముక్కంటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం తదుపరి చదివింపులు స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తారు.



04వ తేదీ బుధవారం ఉదయం స్వామి వారికి అభిషేకాలు ఆలయ ప్రాంగణంలో విశేష పూల అలంకరణ,భక్తులకి స్వామివారి దర్శనం తదుపరి అత్యంత వైభవంగా (స్వామివారి రథోత్సవం) ఈ వేడుకలను చూడాలంటే నరసాపురం గ్రామానికి వెళ్లాల్సిందే. స్వామివారి రథోత్సవం ముందు చిన్న గుండ్లపల్లి,నాగనపల్లి,ఊటూరు,బొంపల్లి,దేవర ఎద్దుల నాణ్యములతో గొప్ప విద్యుత్ దీపాలంక రణతో గారడీ బొమ్మలు,కీలు గుర్రాలు,గేరిగ దాన్సులు ఎద్దు నెమలి, కోలాటం,చెక్కభజన కావడి దాన్సులుతో, దిన్నెపల్లి, పేట్రాజుపల్లి, మంగళం కాలనీ వాసులతో చెక్కభజన కార్యక్రమాలు,నారేవారిపల్లి వాసులతో పిల్లంగోవి, ాయిద్యము, బ్యాండ్, డ్రమ్ములతో,శ్రీ రాములు భజనలు,ఆర్కెస్ట్రా,శ్రీ వినాయక జానపద కోలాటం,అంగరంగ వైభవంగా కనివిని ఎరగని రీతిలో నిర్వహిస్తారు,స్వామివారి దర్శనం కోసం ఆ వేడుకలు చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొంటారు.

బుధవారం మధ్యాహ్నం 03 గంటల నుంచి అన్నదాత కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమంలో వేల మంది భక్తులు పాల్గొన్నారు. 5వ తేదీ గురువారం మధ్యాహ్నం రెండు గంటలకి ఎల్లంకిని వేషం గ్రామస్తులచే నిర్వహిస్తారు,అనంతరం వసంతోత్సవం అనంతరం నరసాపురం గ్రామస్తులు తమాషా వేషధారణ,తదుపరి ధోపోత్సవం అనంతరం స్వామి అమ్మవార్లు ఊరేగింపు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా దేశింగరాజు నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ విచ్చేసి ఈ ఉత్సవాలను విజయవంతం చేసి స్వామివారి దర్శనం పొంది స్వామి వారి ప్రసాదం స్వీకరించి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం గ్రామస్తులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా శివపార్వతి



మదనపల్లి: పబ్లిక్ టుడే న్యూస్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన బాలకృష్ణమూర్తి స్థానంలో ఆర్థిక శాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు ఆర్. శివ పార్వతి దేవికి ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను ఇంటర్మీడియట్ అధికారులు అప్పగించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా, శివ పార్వతి దేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన బాలికల జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టడం తనకు ఆనందంగా ఉందన్నారు. కర్తవ్యనిష్ఠతో విధులను నిర్వర్తించి కళాశాలకు, పట్టణానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమన్వయంతో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు మాట్లాడుతూ నూతన ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించడం హర్షణీయమని, మునుపటిలాగే మంచి ఫలితాలు సాధించేందుకు అందరూ కృషి చేస్తామని తెలిపారు. కళాశాల అభివృద్ధికి ఆమె విశేషంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, విద్యార్థుల సంక్షేమం, కళాశాల అభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి, కామర్స్ అధ్యాపకులు పి.వి. రమణ , సతీష్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా మారెడ్డి కుటుంబం

పులివెందుల ( పబ్లిక్ టుడే) స్థానిక పులివెందుల టిడిపి కార్యాలయంలో తొండూరు మండలం మదూరు గ్రామం ఎస్సీ కాలనీ చెందిన కత్తి నాగయ్య కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన పులివెందుల జడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ..మారెడ్డి లతా రెడ్డెమ్మ కు కృతజ్ఞతలు తెలుపుతూ నాగయ్య పేదరికం లో ఉన్నప్పటికీ కుటుంబ పోషణ కోసంకూలి పనులు చేసుకుంటూజీవనం సాగించే వారు నాగయ్య వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మంచానికి పరిమితమైన కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరగా నిలిచిందని ఎస్సీలకు మా రెడ్డి కుటుంబం అండగా ఉంటుందని వారుఅన్నారు.



## పార్లమెంట్ అధ్యక్షుడు సుఖవాసి ప్రసాద్‌కు అఖండ స్వాగతం

కురబలకోట మార్చి 2 పబ్లిక్ టుడే. టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ కు కురబలకోట మండలంలో ఆ పార్టీ నాయకులు అఖండ స్వాగతం పలికారు. సోమవారం ఆయన రాయచోటి నుంచి అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో జరిగే పార్టీ పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరారు. మార్గమధ్యంలో అంగళ్ల కు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా పేల్చి భారీ ఎత్తున స్వాగతం పలికారు. కూటమి నాయకులు మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతించారు. పార్టీ పటిష్టతకు, కార్యకర్తలకు అండగా నిలిచి అభ్యున్నతికి కృషి చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురబాలకోట మండలం తెలుగు యువత అధ్యక్షులు శెట్టి సీతారాంబాబు, మాజీ ఎంపీపీ తిమ్మరాయుడు, రాజంపేట పార్లమెంటరీ బి సి అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, మేస్త్రీ రమణ, రాజారెడ్డి, బొగ్గు భాస్కర్, కృష్ణమూర్తి, నాయుడు , కూటమి నాయకులు ,కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోన పెద్ద వెంకటరామిరెడ్డి మెమోరియల్ మండల్ లెవెల్ టాలెంట్ టెస్ట్

పులివెందుల (పబ్లిక్ టుడే) ఈరోజు లింగాల మండల స్థాయిలో అన్ని ప్రాథమిక పాఠశాలలలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థులకు " కోన పెద్ద వెంకటరామిరెడ్డి మెమోరియల్ మండల్ లెవెల్ టాలెంట్ టెస్ట్ " జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద కుడాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల నుండి 5వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థుల వంతున వారి ఉపాధ్యాయులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప జిల్లా విద్యాశాఖ అధికారి సంసిద్దీన్, కడప జిల్లా నూతన ఐజజుదీ సెక్రటరీ చంద్రశేఖర్ ,ాామీా విజయ భాస్కర్ , రాష్ట్ర సైన్స్ ఫోరం అధ్యక్షుడు బి మహేశ్వర్ రెడ్డి, జి కృష్ణారెడ్డి ( ప్రతిభా పరీక్ష క్వశ్చన్ పేపర్ తయారుచేసినవారు )ఎంఈఓ 1 విశ్వనాథ రెడ్డి మరియు ఎంఈఓ 2 రామకృష్ణ , మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. మండలం నుండి దాదాపు 35 మంది పిల్లలు పరీక్షకు హాజరు అయ్యారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతిని సి అభిరామ్ ఇంటి ఓబయ్య పల్లె పాఠశాల విద్యార్థి, రెండవ



బహుమతిని ఎం లోకేష్ కామసముద్రం పాఠశాల విద్యార్థి, తృతీయ బహుమతిని బి మణికంఠ ఇంటి బొబాయపల్లి విద్యార్థి మరియు పి సత్యానంద్ బోనాల పాఠశాల విద్యార్థి కైవసం చేసుకోవడం జరిగింది. అలాగే ఏడు మందికి కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం కూడా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ మధ్యాహ్నం భోజనం కూడా దాత అయిన పెద్దకూడాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడైన చలమారెడ్డి సార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అవసరమైన మొత్తం ఆర్థిక సహాయం కూడా ఆయనే అందజేయడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం తన తండ్రి పేరు మీద లింగాల మండలం, తమ తొండూరు మండలం మరియు పులివెందుల మండలంలో ని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే ఐదవ తరగతి విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఐజూకి తెలియజేయడం జరిగింది. డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలలోని ప్రతిభను బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడానికి కావలసిన ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చిన చలమారెడ్డి ని అభినందిస్తూ దృశ్యాలువాతో సత్కరించడం జరిగింది. ఇలా ఒక మంచి కార్యక్రమాన్ని లింగాల మండలంలో నిర్వహించడానికి ప్రోత్సహిస్తున్న మండల ఎంఈఓ లు రామకృష్ణయ్యని, విశ్వనాథ రెడ్డిని మరియు మండల ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలలో పనిచేస్తున్న ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు వాసుదేవ రెడ్డి, సాంకేతిక సహాయం అందించిన నాగార్జున రెడ్డి మరియు సెల్వ రాజులు మిగిలిన ఉపాధ్యాయులందరూ చక్కగా పాల్గొని సహకరించడం జరిగింది

## సైబర్ దాడులు, సోషల్ మీడియాలపై అవగాహన



కురబలకోట మార్చి 2 పబ్లిక్ టుడే. కురబలకోట మండలం అంగళ్ళు కు సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఇంటర్నేషనల్ రిలేషన్స్ సెల్ వారి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఆరోగ్యం మరియు శ్రేయస్సు, సైబర్ దాడులు మరియు సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్, దక్షిణ భారత అధ్యక్షుడు డాక్టర్ జయవర్మ ఆర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్ మరియు సోషల్ మీడియాను అధికంగా వినియోగించడం వల్ల వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని అన్నారు. రీల్స్, షార్ట్స్, గేమ్స్ వంటి వాటిలో ఎక్కువ సమయం గడపడం వలన విలువైన సమయం వృథా అవుతుందని అన్నారు. అయితే మొబైల్‌ను సరైన విధంగా ఉపయోగిస్తే ప్రస్తుత వ్యవహారాలు, ఇంగ్లీష్ నైపుణ్యాలు, వ్యక్తిత్వాభివృద్ధి వంటి అంశాలలో ఉపయోగకరమైన అనేక యాప్స్ ద్వారా ప్రయోజనం పొందవచ్చని సూచించారు. ఇటీవలి కాలంలో ఆన్లైన్ లోన్ మోసాలు, ఫేక్ లింకులు, ఎస్ఎంఎస్‌లు, అనుమానాస్పద యాప్స్ ద్వారా సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టి, స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకుని ప్రణాళికతో ముందుకు సాగితే మంచి భవిష్యత్తు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్-ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు.విజయ లక్ష్మీ, అసిస్టెంట్ డీన్స్- ఫస్ట్ ఇయర్ బి.టెక్ డాక్టర్ కే.చంద్ర మోహన్, డాక్టర్ సుబ్బా రావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ పార్కుకు ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి పేరు

వల్లూరు (కడప), మార్చి 2, పబ్లిక్ టుడే: కడప నగరంలోని గాంధీనగర్ స్కూల్ ఎదురుగా ఉన్న ఫౌంటెన్ గ్రీన్ పార్కుకు స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి పేరు పెట్టాలని నగర పాలక సంస్థ ఏకగ్రీవంగా తీర్మానించింది. మేయర్ సురేష్ కుమార్ అధ్యక్షతన ఈ నిర్ణయం తీసుకున్నారు. తీర్మానానికి కృషి చేసిన మేయర్‌ను సీపీఐ నగర కార్యదర్శి వెంకట శివ, ఇతర నాయకులు కలిసి మొక్కను బహూకరించి మర్యాదపూర్వకంగా సన్మానించారు.





## మల్లయ్య కొండలను మైనింగ్‌పరం చేయకండి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 2 పబ్లిక్ టుడే : తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని పవిత్రమైన సాదు మల్లయ్య కొండలను మైనింగ్ కు అప్పజెప్పరాదని మల్లికార్జున స్వామి అన్నదాన కమిటీ సభ్యులు కోరారు. సోమవారం వారు మల్లయ్య కొండ కింద సమావేశమై లక్షలాదిమంది భక్తుల ఆరాధ్య దైవం సాదు మల్లయ్య కొండ లో వెలసిన మల్లికార్జున స్వామి సంచరించిన ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం మైనింగ్ కు అనుమతి ఇవ్వడం పై వారు ఆక్షేపించారు. ప్రతిరోజు వేలాదిమంది భక్తులు మల్లయ్య కొండ మహాశివుని దర్శించుకుంటారని మహాశివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అలాంటి మహాన్విత మల్లికార్జున స్వామి కొండలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కొండలను కాపాడుకోవడానికి మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్ట, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండటానికి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాల సేకరణ లో ప్రతి ఒక్కరూ పాల్గొని మల్లయ్య కొండలను కాపాడుకోవడానికి ముందుకు రావాలని కోరారు.

# అసంఘటిత కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి



చెన్నూరు: మార్చి2: పబ్లిక్ టుడే; అసంఘటిత మరియు భవన నిర్మాణ కార్మికవపట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని అసంఘటిత నిర్మాణ శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కే. ఓబులేసు అన్నారు.చెన్నూరులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి కార్మికుల తరపున విన్నవించుకోవడం ఏమనగా భవన నిర్మాణ కార్మికులు వారు చేసే పనుల పట్ల పనులలో వారికున్న జాగ్రత్తల పట్ల మరి కడప జిల్లాలో ఉన్న ప్రభుత్వ అధికారులు కార్మికుల చట్టంలో ఉన్న విషయ సూచక విషయంలో కార్మికులను పట్టించుకోకపోవడం వారి యొక్క జాగ్రత్త విషయాలను గాలికి వదిలేయడం సమంజసం కాదన్నారు. వారి పట్ల నిర్లక్ష్యం చేయటం మంచిది కాదు మరి ఈ ప్రభుత్వం వారు కార్మికులైన వారి పట్ల లేబర్ కార్డులు, వాటి యొక్క రెన్యువల్ కొరకు డబ్బులు కట్టించుకుంటుంది తప్ప మరి ఆ కట్టించుకుంటున్న డబ్బులు విషయమై ఎంత జాగ్రత్తగా కట్టించుకుంటూ ఉందో అంతే జాగ్రత్తగా వాళ్లకు రావలసినటువంటి చట్టపరమైన హక్కులు ఏవైతే ఉన్నాయో అవి రాకపోవడం దురదృష్టకరంఅని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ రంగాలు కార్మికుల పట్ల చిన్నచూపు చూడకుండా కార్మికులకు రావాల్సినటువంటి హక్కులు ఏవైతే ఉన్నాయో అది ఇప్పించెదరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోజువారి కూలి పని చేసే కార్మికులకు గత ప్రభుత్వం కూడా అదిగో చందమామ ఇదిగో చందమామ అని కార్మికులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని వారికి చాలా పెద్ద అన్యాయమే చేసిందన్నారు. ఇప్పటికైనా ఉన్న ప్రభుత్వము ప్రభుత్వ రంగాల్లో పనిచేసే అధికారులు కార్మికుల విషయంలో చిన్నచూపు చూస్తే సహించబోమని అదేవిధంగా చిన్న చూపు చూసే వారి పట్ల వివిధ రంగాల్లో ఉన్న కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. కార్మికుల కోసం కార్మిక చట్టంలో ఉన్న హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసి వాటిని దక్కించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## గల్లంతైన ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు లభ్యం

వల్లూరు, మార్చి 2, పబ్లిక్ టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పుష్పగిరి వద్ద నదిలో ఆదివారం గల్లంతైన ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు సోమవారం లభ్యమయ్యాయి. సెలవుదినం కావడంతో సరదాగా గడిపేందుకు వచ్చి నదిలో దిగిన వీరు ఊహించని రీతిలో ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. ?మృతులను చైతన్య (25), పోలు శ్రీనాథ్ (23)గా గుర్తించారు. ఆదివారం వీరు నదిలో గల్లంతైన విషయం తెలుసుకున్న వెంటనే అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కమలాపురం అగ్నిమాపక సిబ్బంది, స్థానిక జాలర్ల సహాయంతో సోమవారం ఇద్దరి మృతదేహాలను వెలికితీశారు. చేతికొచ్చిన యువకులు విగతజీవులుగా మారడంతో కన్నవారి రోదనలు మిన్నంటాయి. ?ఈ ఘటనపై ఎస్ఐ శివనాగిరెడ్డి మాట్లాడుతూ.. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించామన్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## శ్రీ గౌవితిమరాయ ఆలయంలో భజన

రామసముద్రం, మార్చి 2 పబ్లిక్ టుడే మండలంలోని శ్రీ గౌవితిమరాయ స్వామి ఆలయం నందు నూతనంగా నేర్చుకున్న కోలాటం పండ్ర భజన కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఖాతాదారుల సహకారంతోనే కర్ణాటక బ్యాంక్ అభివృద్ధి



ప్రొద్దుటూరు, మార్చి 2, పబ్లిక్ టుడే: ఖాతాదారుల సహకారంతోనే కర్నాటక బ్యాంక్ ప్రొద్దుటూరు బ్రాంచి దినదినాభివృద్ధి జరిగిందని బ్రాంచ్ మేనేజర్ కమలాకర్ తెలిపారు. సోమవారం స్థానిక గిద్దంగి వీధిలోని కర్నాటక బ్యాంక్ ప్రొద్దుటూరు లో బ్రాంచి లో ఆయన ఆధ్వర్యంలో బ్రాంచి 11వ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాతాదారులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ఖాతాదారుల సహకారం బ్రాంచి అభివృద్ధి కి మరువలేనిదన్నారు. 1924లో మంగళూరు లో ప్రారంభమైన ఈ బ్యాంక్ దాదాపు 967 బ్రాంచిలతో 22 రాష్ట్రాల్లో విస్తరించి వుందని తెలిపారు. తమ బ్యాంక్ ద్వారా ఎంఎస్ఎంఈ రుణాలు, విద్యా రుణాలు, గోల్డ్ లోన్, హౌస్ లోన్, కార్ లోన్, వేర్ హౌస్ లోన్, గోల్డ్ లోన్ అందిస్తున్నామని వివరించారు. దాదాపు 83 కోట్ల రూపాయల మేర రుణాలు, సుమారు 33 కోట్ల రూపాయల డిపాజిట్లతో సంస్థ నడుస్తోందని తెలిపారు. తమ బ్యాంక్ యూజర్ ఫ్రెండ్లీ బ్యాంక్ అన్నారు. సేవింగ్స్ బ్యాంక్, కరెంట్ బ్యాంక్ తక్కువ ధరకే అందుబాటులో వున్నాయని తెలిపారు. కాగా పాల్గొన్న పలువురు ఖాతాదారులు బ్యాంక్ సేవలను, సిబ్బంది సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సిబ్బంది ఆదినారాయణ రెడ్డి,కుడుముల శ్రీనివాసరెడ్డి,దశమందం శ్రీనివాసరావు, ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా బీజేపీలోకి వెళ్తా

### మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి

వల్లూరు (కమలాపురం), మార్చి 2, (పబ్లిక్ టుడే): తాను త్వరలోనే భారతీయ జనతా పార్టీలో చేరబోతున్నట్లు మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కమలాపురంలోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీలో చేరకుండా కొందరు ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టించారని, అయితే రాష్ట్ర బీజేపీ నాయకత్వం వద్ద వారి ఆటలు సాగలేదని ఆయన విమర్శించారు. తన ప్రయాణానికి ఎదురైన అడ్డంకులన్నింటినీ తాను అధిగమించానని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే కాషాయ కండువా కప్పుకుని, అధికారికంగా బీజేపీ నాయకుడిగా విలేకరుల సమావేశం నిర్వహిస్తానని వీరశివారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.







# మల్లేశ్వర స్వామికి వైభవంగా అభిషేకం

చెన్నూరు; మార్చి 2; పబ్లిక్ టుడే; మానవ జీవన విధానంలో అన్ని దానాలలో కెల్లా అన్నదానం చాలా గొప్పదని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలోని అర్చకులు ఆంజనేయ శర్మ పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం ఎవరో ఒకరు దాతలు అన్నదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సోమవారం రోజు స్థానిక భవాని నగర్కు చెందిన పిన్నపురెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మల్లేశ్వర స్వామికి అభిషేకంతో పాటు, నవగ్రహ శాంతి హోమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ఆంజనేయ శర్మ మాట్లాడుతూ 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అనే నానుడితో ఎంతో విశిష్టమైనది అని మనిషి జీవించాలంటే ఆహారం ఎంతో అవసరమని కడుపునిండా భోజనం పెడితే ఇక చాలు అనడంతోపాటు అన్నదాత సుఖీభవ అనే దీవెనలు అందుకుంటారని వివరించారు. అన్నదానం తప్ప మరే ఇతర దానాలు చేసిన మనిషికి సంతృప్తి ఉండదని, ఇంకా కొంచెం పొంది ఉంటే బాగుంటుందని అనుకోవడం మానవ సహజమని పేర్కొన్నారు. అలాగే నవగ్రహ శాంతి హోమం ద్వారా కుటుంబంలో ఎటువంటి అశాంతి ఉన్నా కూడా తొలగిపోతుందని వివరించారు. మనస్ఫూర్తిగా అన్నదానం చేసేవారు స్వచ్ఛందంగా వచ్చి ఆలయంలో వారి పేర్లను నమోదు చేసుకుంటే ప్రతి సోమవారం రోజు ఈ కార్యక్రమాలు వారి పేర్లతో జరిపిస్తామని పేర్కొన్నారు.

## వ్యర్థాలివ్వండి - నిత్యావసర సరుకులు తీసుకోండి



పులివెందుల (పబ్లిక్ టుడే) గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు, వ్యర్థాల నిర్వహణను ప్రజలకు లాభదాయకంగా మార్చే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛ రథం" కార్యక్రమాన్ని వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించి, పథకం యొక్క విశేషాలను ప్రజలకు వివరించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ప్రారంభమైన ఈ 'స్వచ్ఛ రథం' వాహనానికి ప్రజలు తమ ఇళ్లలోని పనికిరాని ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పాత పేపర్లు, పుస్తకాలు మరియు అట్టపెట్టెలను అందజేయవచ్చు.వీటితో పాటు నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం తదితర వస్తువులను కూడా ఈ వాహనం సేకరిస్తుంది.ప్రజలు ఇచ్చే వ్యర్థాలను అక్కడికక్కడే తూకం వేసి, అందుకు సమానమైన నగదును లెక్కించి, దానికి సరిపడా నిత్యావసర సరకులను వెంటనే అందజేస్తారు.ఈ స్వచ్ఛ రథంలో సబ్బులు, టూత్‌పేస్టులు, ఉల్లిపాయలు వంటి సుమారు 20 రకాల నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంటాయి.గ్రామంలో ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ వాహనం తిరిగేలా పక్కా ప్రణాళికను రూపొందించారు. ఈ విధానం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా మారడమే కాకుండా, వ్యర్థాలకు బదులుగా నిత్యావసరాలు ప్రజల ఇంటి వద్దే లభిస్తాయి.ఈ కార్యక్రమం ద్వారా అటు పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు, ఇటు వాహనదారుడికి కూడా ఉపాధి లభిస్తుందని రఘునాథరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' దిశగా అడుగులు వేస్తున్నామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ చంద్రశేఖర స్వామి కళ్యాణం

రామసముద్రం,మార్చి 2 పబ్లిక్ టుడే మండలంలోని డిగో పేటలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న పార్వతి సమేత స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఆలయ ప్రాంగణం నందు వేదమంత్రాలు నడుమ శ్రీ ప్రసన్న పార్వతి సమేత శ్రీ చంద్ర శేఖర స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగ జరిగింది. ఈ వేడుకను తిలకించేందుకు మండల నల్ల మూలల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఆలయ ప్రాంగణము నందు భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నేడు బుధవారం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.





## విబిజి రాంజీ పోస్టర్ల ఆవిష్కరణ

కురబలకోట మార్చి 2 పబ్లిక్ టుడే. వీబీజి రామ్ జి పథకం ద్వారా చేపట్టే కార్యక్రమాలతో గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేయవచ్చునని ఎంపీడీఓ సి గంగయ్య అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో వీబీజి రామ్ జి ఫోస్టర్ లను ఆవిష్కరించినారు ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రస్తుతం జరుతున్న ఉపాధి పనులను ఇంకా పారదర్శకంగా నిర్వహించడం తోపాటు ఉపాధి వేతనదారులకు 125 రోజులు పని కల్పించడం జరుతుందని, రైతుల కు వ్యవసాయ పనుల సమయం లో కూలీల కొరత లేకుండా ఉండేందుకు గాను 60 రోజులు ఉపాధి విరామం ప్రకటించడం జరుగుతుందని అన్నారు, గ్రామాలలో సుస్థిర అభివృద్ధి కి అవసరం అయిన రోడ్లు, కాల్వలు పనులను, రైతులకు ఉపయోగపడే భూమి అభివృద్ధి పనులు పండ్ల తోటల పనులను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో×జణూ సీడీపీఓ సుజాత ఘాూ సుబ్రహ్మణ్యం, వీజూ ద్వారకానాథ్,ఘాూవీ శ్రీనివాసులు,ఘాూ నాగరాజు, డిప్యూటీ ఎంపీడీఓ బాలమూర్తి, జీజు నాగన్న గౌడ్ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.